www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 12 మార్చి 2025 | 5 | పశ్చిమ గోదావరి

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - నరసాపురం

లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్‌డిఒ దాసిరాజు హెచ్చరించారు. ఆర్‌డిఒ కార్యాలయంలో గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టం అమలు కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్కానింగ్ సెంటర్లపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది డివిజన్‌లోని స్కానింగ్ సెంటర్లలో దశల వారీగా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడిన వైద్యులకు చట్టప్రకారం మొదటి తప్పునకు మూడేళ్ల జైలుశిక్ష, రూ.50,000 జరిమానాతో పాటు భారత వైద్య మండలి వద్ద వైద్యుల ధ్రువీకరణ పత్రం ఐదేళ్ల వరకూ తొలగించబడుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌ఒ వి.ప్రసాద్, డాక్టర్ జెట్టి గణేష్ బాబు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గన్నాబత్తుల సత్యవతి, పులపర్తి ప్రతాప్, అల్లూరి నళిని దేవి, వై.విజయ భాస్కర్ పాల్గొన్నారు.

ఓపి.. ఫీ'జులుం'..!

'వెంకటేశ్వరరావు అనే వ్యక్తి కాలునొప్పితో తాడేపల్లిగూడెంలో ఓ ప్రయివేటు ఆసుపత్రికి వెళ్లారు. ఓపీ చీటీ కింద రూ.400 తీసుకున్నారు. వారం మాత్రమే పని చేస్తుందని చెప్పారు. వారం రోజులు దాటి ఒక్కరోజు గడిచినా మళ్లీ రూ.400 పెట్టి ఓపీ చీటీ తీసుకోవాల్సిందే అన్నారు. ప్రయివేటు ఆసుపత్రుల్లో ఓపీ చీటీ నుంచి మందుల వరకూ బాదుడే బాదుడు అన్నట్లు పరిస్థితి మారిపోయింది'.

ఏలూరుకు చెందిన సత్యనారాయణ అనే వ్యక్తి పట్టణంలోని ప్రయివేటు ఆసుపత్రికి వెళ్తే ఓపీ చీటీ కింద రూ.500 తీసుకున్నారు. కేవలం పది రోజులు మాత్రమే గడువు అన్నారు. ఇదేమని అడిగితే మా ఆసుపత్రిలో ఇంతేనని సమాధానమిచ్చారు. పరీక్షలు, మందుల పేరుతో బిల్లు తడిసిమోపెడైంది.'

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ప్రయివేటు ఆసుపత్రులపై వైద్యఆరోగ్యశాఖ పర్యవేక్షణ కొరవడింది. దీంతో ప్రయివేటు ఆసుపత్రుల యాజమాన్యాలు 'ఆడిందే ఆట.. పాడిందే పాట' అన్నట్లుగా పరిస్థితి తయారైంది. ఓపీ (అవుట్ పేషెంట్) చీటీ దగ్గర నుంచి రక్త పరీక్షలు, స్కానింగ్‌లు, మందుల పేరుతో జనాలను నిలువు దోపిడీ చేస్తున్న పరిస్థితి ఉంది. చిన్నపాటి అనారోగ్యం వచ్చిన సామాన్య ప్రజానీకం బెంబేలెత్తిపోయే పరిస్థితి నెలకొంది. ఆహారంలో కల్తీ, మారిన జీవనశైలితో చిన్న, పెద్ద తేడా లేకుండా అందరినీ రోగాలు చుట్టుముడుతున్నాయి. ప్రభుత్వాసుపత్రుల్లో అరకొర సదుపాయాలే ఉండటంతో జనం ప్రయివేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్తే ఇల్లు, ఒల్లు గుల్ల చేస్తున్న దుస్థితి నెలకొంది. ఏలూరు జిల్లాలో మొత్తం 262 ప్రయివేటు ఆసుపత్రులు ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లాలోనూ అదే సంఖ్యలో ఆసుపత్రులు ఉన్నాయి. రెండు జిల్లాల్లో దాదాపు 500 వరకూ ప్రయివేటు ఆసుపత్రులు ఉన్నాయి. ప్రతిరోజూ వేలాది మంది రోగులు ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్తుంటారు. ఇంతమంది జనం వెళ్తున్న ఆసుపత్రుల గురించి వైద్యఆరోగ్యశాఖ అసలు పట్టించుకోవడం లేదు. నిబంధనల ప్రకారం నెలకోసారి తనిఖీలు చేయాలని ఉన్నప్పటికీ అటువంటి పరిస్థితి లేదనే చెప్పాలి. ముఖ్యంగా ఓపీ ఫీజు విషయంలో నిబంధనలు ఏమిటో ఏఒక్కరికీ అర్థంకాని పరిస్థితి ఉంది. ప్రయివేటు ఆసుపత్రులు ఓపీ ఫీజులను ఇష్టానుసారం పెంచేస్తూ గడువు సమయాన్ని తగ్గించేస్తున్నాయి. ఓపీ ఫీజు అనేది ఏవిధంగా నిర్ణయిస్తారు.. దీనికి నిబంధనలు ఏమైనా ఉన్నాయా.. లేక ఇష్టానుసారంగా నిర్ణయించుకోవచ్చా అనేది అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. రక్తపరీక్షలు, స్కానింగ్‌లు అక్కడే చేయించుకోవాలి. మందులు సైతం అక్కడే తీసుకోవాలి. ఆ మందులు మరెక్కడా దొరకవు. నిబంధనల ప్రకారం ఓపీ ఫీజు నుంచి పరీక్షల వరకూ అన్నింటికీ సంబంధించి వసూలు చేసే ధరల పట్టిక ఆసుపత్రుల ఆవరణలో బోర్డు పెట్టి ప్రదర్శించాల్సి ఉంది. అటువంటి పరిస్థితి ఎక్కడా కానరాని పరిస్థితి. ఎక్స్‌రే ఖరీదు రూ.300 ఉండగా చాలా ఆసుపత్రుల్లో రూ.450 వరకూ వసూలు చేస్తున్నారు. అదేమని ప్రశ్నిస్తే అనేక కారణాలు చెబుతున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వైద్యుల నుంచి ఆసుపత్రి సిబ్బంది వరకూ రోగులపై తీవ్ర ఆగ్రహావేశాలు ప్రదర్శించడం పరిపాటిగా మారిపోయింది. వేరే ఆసుపత్రికి వెళ్లాలని సమాధానం సైతం వస్తోంది. ప్రయివేటు ఆసుపత్రుల నిర్వహణకు సంబంధించిన నిబంధనలపై వైద్యఆరోగ్యశాఖ సైతం ప్రజలకు అవగాహన కల్పించడం లేదు. ప్రయివేటు ఆసుపత్రుల నుంచి అధికారులు మామూళ్లు తీసుకుని పట్టించుకోవడం లేదనే విమర్శలు సైతం వెల్లువెత్తుతున్నాయి.

చిన్నపాటి రోగానికి సైతం రూ.వేలల్లో ఖర్చు

జ్వరంతో ప్రయివేటు ఆసుపత్రికి వెళ్తే కనీసంగా రూ.నాలుగు నుంచి రూ.ఐదు వేలు ఖర్చవుతోంది. నిబంధనల ప్రకారం మందుల చీటిపై మందు పేరు మాత్రమే రాయాలి. ప్రయివేటు ఆసుపత్రుల్లో ఇప్పటికీ బ్రాండ్ పేర్లే రాస్తున్నారు. అవి వారి ఆసుపత్రిలో తప్ప ఇంకా ఎక్కడా దొరకని పరిస్థితి ఉంటుంది. కిడ్నీ, ఊపరితిత్తులు వంటి పెద్ద సమస్యలతో వెళ్తే ఎంత బిల్లు అవుతుందో చెప్పలేని పరిస్థితి ఉంది. ఆరోగ్యశ్రీ ఉన్నా చాలాచోట్ల సొమ్ము వసూలు యథేచ్ఛగా సాగిపోతుంది. ఫిర్యాదు చేస్తే సరిగా పట్టించుకోరనే భయంతో రోగులు, వారి బంధువులు నిస్సహాయంగా ఉండిపోతున్నారు. ఆరోగ్యశ్రీలో వైద్యం చేస్తూ అదనపు సొమ్ము వసూలు చేస్తే ఫిర్యాదు చేయండంటూ ఆరోగ్యశ్రీ అధికారులు చెబుతున్నా పెద్దగా రోగులు ముందుకు రాని పరిస్థితి ఉంది.

- ప్రయివేటు ఆసుపత్రులపై ప్రభుత్వ పర్యవేక్షణ కరువు
- రెండు జిల్లాల్లో దాదాపు 500 వరకూ ప్రయివేటు ఆసుపత్రులు
- పదిరోజుల గడువు ఓపి చీటీకి రూ.400 నుంచి రూ.వెయ్యి వరకూ వసూలు
- గతంలో నెల రోజులు గడువు చీటీకి రూ.వంద మాత్రమే
- లాభార్జనే ధ్యేయంగా ప్రయివేటు ఆసుపత్రుల ఇష్టారాజ్యం
- పరీక్షలు, మందులు సమస్తం అన్నీ అక్కడే
- జ్వరంతో వెళ్లినా రూ.ఐదు వేలకుపైగా బాదుడు

ప్రయివేటు ఆసుపత్రుల్లో దోపిడీపై ప్రభుత్వం దృష్టి సారిస్తేనే సామాన్య ప్రజానీకానికి మేలు జరిగే అవకాశం ఉంది. లేకపోతే కష్టపడి సంపాదించిందంతా ప్రయివేటు ఆసుపత్రులకే సరిపోయే పరిస్థితి.

జిల్లాలకు ప్రత్యేక ఇన్‌ఛార్జి అధికారులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఏలూరుకు ఆమ్రపాలి
'పశ్చిమ'కు ఎ.సూర్యకుమారి
జోనల్ అధికారిగా అజయ్ జైన్

ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణ, అమలుకు సంబంధించి జిల్లాలకు ప్రత్యేక ఇన్‌ఛార్జీలుగా ఐఎఎస్ అధికారులను ప్రభుత్వం నియమించింది. ఐదు జిల్లాలకు సంబంధించిన జోనల్ ఇన్‌ఛార్జీలుగా సీనియర్ ఐఎఎస్‌లను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం జాబితా విడుదల చేసింది. ఏలూరు జిల్లాకు ఇన్‌ఛార్జి అధికారిగా కె.ఆమ్రపాలి నియమితులయ్యారు. పశ్చిమకు ఇన్‌ఛార్జి అధికారిగా ఎ.సూర్యకుమారిని నియమించారు. ఏలూరు, పశ్చిమ, కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాలకు జోనల్ ఇన్‌ఛార్జిగా సీనియర్ ఐఎఎస్ అధికారి అజయ్‌జైన్‌ను నియమించారు. జిల్లా ఇన్‌ఛార్జి అధికారులుగా నియమితులైన వారు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులకు సహాయకారిగా ఉండాలి. 15 రోజులకొకసారి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించడంతోపాటు వివిధ పనులను ఇన్‌ఛార్జి అధికారులకు ప్రభుత్వం అప్పగించింది.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - తణుకు

సిఎం పర్యటన ఏర్పాట్లపై మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

ముఖ్యమంత్రి చంద్రబాబు స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈ నెల 15న శనివారం తణుకు రానున్న నేపథ్యంలో పర్యటనా ఏర్పాట్లను మంగళవారం కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం ఆస్మీ పరిశీలించారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. తొలుత పాలిటెక్నిక్ కాలేజీలోని హెలీప్యాడ్ ప్రాంతాన్ని, ఆడిటోరియం, జాస్తి సీతామహలక్ష్మి బాలికోన్నత పాఠశాలలో పార్కింగ్ ప్రదేశం, జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్‌లో ప్రజావేదిక స్టాల్స్ ప్రదర్శనకు పరిశీలించారు. అనంతరం సమావేశంలో వారు మాట్లాడుతూ బుధవారం ఆయా ప్రాంతాలను ముఖ్యమంత్రి కార్యాలయ సెక్యూరిటీ విభాగం పరిశీలించిన తరువాత ఖరారు చేస్తామన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలోని ఆడిటోరియంలో సుమారు 300 మంది ప్రతినిధులతో నిర్వహించనున్న ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొనున్నారు. జెడ్‌పి హైస్కూల్ సభా ప్రాంగణంలో సుమారు మూడు వేల మందితో ఏర్పాటు చేయనున్న బహిరంగ సమావేశంలో చంద్రబాబు ప్రసంగిస్తారు. అదే ఆవరణంలో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన స్టాల్స్‌ను సిఎం సందర్శించనున్నారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్‌ను ఆదేశించారు. పర్యటనలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, ఎఎస్‌పి వి.భీమారావు, తాడేపల్లిగూడెం, నరసాపురం ఆర్‌డిఒలు కతీబ్ కౌసర్‌భానో, దాసి రాజు, డిఎస్‌పి డి.విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ టి.రామకుమార్, తహశీల్దార్ డివివిఎస్.అశోక్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించండి

సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ - కొనసాగిన ప్రజాచైతన్య జిల్లాస్థాయి సైకిల్ యాత్ర

తణుకు టిడ్కో ఇళ్ల వద్ద..

వేల్పూరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి..

ప్రజాశక్తి - ఇరగవరం

జనం నివాసముంటున్న ప్రభుత్వ కాలనీల్లో విద్యుత్, రోడ్లు, తాగునీరు, డ్రెయినేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ అన్నారు. ప్రజాచైతన్య సైకిల్ యాత్ర మంగళవారం ఇరగవరం చేరిన నేపథ్యంలో ఘనంగా స్వాగతం పలికారు. మండలంలోని ఓగిడి, కొత్తపాడు, ఇరగవరం, ఎర్రాయిచెర్వు గ్రామాల మీదుగా సైకిల్ యాత్ర సాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని కాలనీల్లో యాత్ర బృందం పర్యటించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంది. గోపాలన్ మాట్లాడుతూ పేద కుటుంబాలు ఇళ్లు నిర్మించుకున్న కాలనీల్లో కనీస సౌకర్యాలు లేక జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలివ్వాలని, గ్రామాల్లో మూడు సెంట్లు భూమి ఇవ్వాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 17న కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నేతలు కామన మునిస్వామి, ఇల్లింద్రపర్తి సత్యనారాయణ, టి.ముసలయ్య, డి.నాగబాబు, పాలా సత్యనారాయణ, జుత్తిగ రామాంజనేయులు, పిల్లి కోటేశ్వరరావు, పెచ్చెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తణుకు: ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పట్టణాల్లో రెండు సెంట్లు భూమి ఇవ్వాలని, టిడ్కో ఇళ్ల పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జెవిఎన్ గోపాలన్ డిమాండ్ చేశారు. మంగళవారం సైకిల్ యాత్ర తణుకు పట్టణానికి చేరిన నేపథ్యంలో ఎర్రజెండాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ర్యాలీగా నరేంద్ర సెంటర్‌కు చేరుకుని సభ నిర్వహించారు. అనంతరం అజ్జరం దగ్గర ఉన్న టిడ్కో ఇళ్లు, ఇందిరమ్మ, జగనన్న, జయంతి కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్నవారికి పట్టాలు ఇవ్వాలని ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్నా ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. పట్టణంలో 912 కుటుంబాలకు ఇచ్చేందుకు నిర్మించిన టిడ్కో ఇళ్ల పనులు నేటికీ పూర్తి కాక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.



పెంటపాడు మండలం అలంపురంలో..

జయంతి కాలనీలో 1980కి ముందు నిర్మించుకున్న ఇళ్లు శిథిలమవుతున్నాయని తెలిపారు. యానాదులకు గతంలో ఉన్న ఇంటి స్థానంలో ప్రభుత్వమే ఉచితంగా ఇల్లు కట్టించి ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఇంటి నిర్మాణానికి కనీసం రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల బాబూరావు, పివి.ప్రతాప్, నేతలు జక్కంశెట్టి సత్యనారాయణ, క్రాంతికుమార్, పి.పూర్ణ, జి.రామకృష్ణ, ఆంజనేయులు, బత్తుల విజయ్, గుబ్బల గోపీ, దుర్గ, వెంకటేశ్వరరావు, ఎస్‌కె.వలీ, త్రిమూర్తులు, పీడీ.మూర్తి, ఉషా తదితరులు పాల్గొన్నారు.

తణుకు రూరల్: అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, కాలనీలో మౌలిక సదుపాయాలైన రోడ్డు, మంచినీరు, డ్రెయినేజీ, వైద్య సదుపాయాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి గోపాలన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ కాలనీలో తాగునీరు, రహదారులు, డ్రెయినేజీ వ్యవస్థ లేక ఇబ్బందులకు గురౌతున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు దొంగల నాగేశ్వరరావు, బండారు వెంకటేశ్వరరావు, పిండి సుబ్బారావు, నీలం బసవయ్య, తూము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెంటపాడు: సిపిఎం ప్రజాచైతన్య సైకిల్ యాత్రకు మండలంలోని అలంపురంలో మంగళవారం సాయంత్రం ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతకాయల బాబూరావు మాట్లాడారు. ప్రజలు కనీసంగా ఉండేందుకు ఇంటి సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తక్షణం కూటమి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నేతలు పి.సత్యనారాయణ, కె.సోమరాజు, చిర్ల పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇరగవరం: కల్లుగీత కార్మికుల ఘనస్వాగతం

తీరు మార్చుకోకుంటే సహించను

ఆర్‌జెడి సిహెచ్.నాగ నర్సింహారావు

ప్రజాశక్తి - నరసాపురం

మున్సిపాల్టీలో శానిటేషన్ అధ్వానంగా ఉంటోందని ఎక్కువ ఫిర్యాదులొస్తున్నాయని కొన్ని పురపాలక సంఘాలకు ఎన్ని సార్లు ఆదేశించినా మార్పురావడం లేదు ఇదే తీరును కొనసాగితే సహించేదిలేదంటూ ఆర్‌జెడి సిహెచ్.నాగ నర్సింహారావు హెచ్చరించారు. మంగళవారం నరసాపురం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో జిల్లాలోని అన్ని పురపాలక సంఘాల కమిషనర్లు, ముఖ్యమైన పలు శాఖల సిబ్బందితో పలు అంశాలపై సమీక్షించారు. మార్చి నెలాఖరు నాటికి నూరుశాతం పన్నులు వసూలు చేయాలన్నారు. ఇప్పటి వరకూ పన్నులు వసూలులో తణుకు ముందజులో ఉంది. మిగిలిన మున్సిపాల్టీలు కూడా స్పీడ్ పెంచాలని, ఏ పురపాలకంలో నీటి, ఇంటి పన్ను బకాయిలు ఉండరాదన్నారు. ప్రభుత్వం చేపట్టిన పి4 సర్వేను వేగవంతంగా చేయాలన్నారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. సమావేశంలో నరసాపురం పురపాలక పనితీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శానిటేషన్ జిల్లా కలెక్టర్, సిఎం పేషికి అత్యధిక ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. కొన్ని నివాసాలకు ఇంటి పన్ను వేయలేదన్న ఫిర్యాదులు ఉన్నాయన్నారు. పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా ఇళ్ల నిర్మాణాలు జరిగాయని, సమస్యలన్నీ 24 గంటల్లో సరి చేయాలన్నారు. లేని పక్షంలో చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించారు



ఆర్‌జెడికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మున్సిపాలిటీ సిబ్బంది

గిట్టుబాటు ధర కల్పించి రొయ్య రైతులను ఆదుకోవాలి

ఎపి రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.బలరాం

ప్రజాశక్తి - నరసాపురం

రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బలరాం

రొయ్యలకు గిట్టుబాటు ధర కల్పించి రొయ్య రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.బలరాం డిమాండ్ చేశారు. మండలంలోని వేముల దీవి పడమర గ్రామంలో మంగళవారం ఆక్వా రైతులను కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ఆక్వా రైతులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ గతంలో వంద కౌంట్ ధర కిలో రూ.290 ఉంటే ప్రస్తుతం రూ.230కి పడిపోయిందని, తద్వారా టన్ను ఒక్కింటికి రు.60 వేలు నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రొయ్యల కొనుగోలులో ప్రభుత్వ జోక్యం లేకపోవడం వల్ల రొయ్యలు కొనుగోలు చేస్తున్న కంపెనీలు కుమ్మక్కై రొయ్య ధరను దారుణంగా తగ్గిస్తున్నాయని విమర్శించారు. ఒకవైపు సీడ్, ఫీడ్ ధరలతోపాటు కరెంటు ఛార్జీలు దారుణంగా పెరగడం వల్ల ఆక్వా రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆక్వా సాగుకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించాలని కోరారు. రొయ్య రైతులను ఆదుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని బలరాం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నేతలు కౌరు పెద్దిరాజు, జల్లి రామ్మోహన్‌రావు, ఎంపిటిసి సభ్యులు మైలా వీర్రాజు, గుత్తుల శ్రీరామచంద్రుడు, కౌరు శ్రీనివాస్, తుమ్మ సూర్యనారాయణ, మైలా జనార్ధనరావు, దివి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

ఎపి నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్‌రెడ్డి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

మాట్లాడుతున్న నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్‌రెడ్డి

విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చని ఎపి నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్‌రెడ్డి తెలిపారు. ఎపి నిట్‌లోని ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ టోర్నమెంట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ దినేష్‌శంకర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. చదువుల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తూనే కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, చదరంగం, పవర్ లిఫ్టింగ్, ఈత పోటీలు వంటి జాతీయస్థాయి క్రీడాపోటీల్లో మెరుపులు మెరిపిస్తుండటం అభినందనీయమన్నారు. ఆటల్లో గెలుపోటములు సహజమని, ఓడిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ ప్రయత్నిస్తే విజయం తప్పకుండా వరిస్తుందని అన్నారు. ముందుగా క్రీడాకారుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడాజ్యోతి వెలిగించారు. ఈ కార్యక్రమంలో డీన్‌లు డాక్టర్ కె.హిమబిందు, డాక్టర్ వీరేష్ కుమార్, అసోసియేట్ డీన్ డాక్టర్ శీనివాసన్, ఆచార్యులు డాక్టర్ తపస్, డాక్టర్ సుదర్శన దీప, సాస్ అసిస్టెంట్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

నీటిఎద్దడి ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు

జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

మాట్లాడుతున్న జెడ్‌పి ఛైర్‌పర్సన్ పద్మశ్రీ

వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అధికారులను ఆదేశించారు. స్థానిక జెడ్‌పి క్యాంప్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులతో ఆమె మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ తాగునీటి సమస్యలు తలెత్తకూడదనే ఉద్దేశంతో వేసవి ముందస్తు ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. బోర్లు, పైప్‌లైన్లు, ట్యాంకుల మరమ్మతులు తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. రాబోయే వర్షాకాలానికి ముందే గ్రామాల్లో కాలువల పూడికతీత చేపట్టాలన్నారు. జల జీవన మిషన్ కింద పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, జిల్లా పరిషత్ నిధుల ద్వారా మంజూరైన పెండింగ్ పనులపై పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో అసౌకర్యం కలగకుండా పక్కా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ సిఇఒ కె.భీమేశ్వరరావు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలోని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మండపాక విద్యార్థి

ప్రజాశక్తి - తణుకు రూరల్

మండపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న సంగాడి సత్యనాగ గణేష్ తణుకులో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-16 కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనపర్చడంతో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.మోహన్‌బాబు తెలిపారు. ఈ నెల 14, 15, 16 తేదీల్లో కడప జిల్లా పులివెందులలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన గణేష్‌కు శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ సంకు సూర్యనారాయణను మండపాక సర్పంచి జానా వెంకటలక్ష్మి, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ గూడూరు మహాలక్ష్మి, టిడిపి గ్రామ నాయకులు ఆత్మకూరు రామకృష్ణ, పాఠశాల సిబ్బంది అభినందించారు.

మహిళల ఆర్థిక స్వావలంబనే చంద్రబాబు లక్ష్యం

భీమవరం టౌన్: మహిళల ఆర్థిక స్వావలంబనే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎపిఐఐసి ఛైర్మన్ మంతెన రామరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగన్ తన తల్లిని చెల్లిని దగా చేసి గెంటేసి రాష్ట్ర మహిళలను అక్కా, చెల్లి అని పిలిచే అర్హత ఎక్కడదని పేర్కొన్నారు. జగన్ రాష్ట్ర మహిళలకు ఉచితంగా ఇల్లు కట్టిస్తామని ఒటిఎస్ పేరుతో రూ.పది వేల నుండి 30 వేల రూపాయల వరకూ బలవంతంగా వసూలు చేసి మహిళలకు అన్యాయం చేశారని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి వారిలో మానసిక స్థైర్యాన్ని నింపి స్వశక్తితో ఆర్థిక ప్రగతికి పునాది వేశారని తెలిపారు. లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలే లక్ష్యంగా సర్ఫ్ మెప్మా ఎస్‌ఎంఎస్‌సి ద్వారా మెప్మాలో 30 వేల మందికి ర్యాపిడో ద్వారా 10 వేల మందికి స్వయం ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. పట్టణ పేద మహిళలకు 645 కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలను ఇప్పించి వారి ఉత్పత్తుల విక్రయానికి ఫ్లిప్కార్ట్‌తో ఒప్పందం కుదిరిందని తెలిపారు. వెయ్యి మంది మహిళలను ఆర్థికంగా ఆదుకునేందుకు విశ్వకర్మ పథకం ద్వారా లక్ష రూపాయలు ఆర్థిక రుణాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు.

తెలుగు ఒలింపియాడ్‌లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - భీమవరం టౌన్

గత అక్టోబర్‌లో లిటిల్ ఛాంప్స్ హైదరాబాద్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి తెలుగు ఒలింపియాడ్‌లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌తో పాటు, ఆరో ర్యాంకు సాధించారని ఆదిత్య స్కూల్ కరస్పాండెంట్, లయన్స్ సభ్యులు కనుపర్తి కృష్ణంరాజు తెలిపారు. మంగళవారం స్కూల్లో ప్రతిభ కనబర్చిన జె.సాయి సిద్ధిక్, కె.రోహితశ్రీ సంజనను అభినందించారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ తమ విద్యార్థులు చదువు, క్రీడలు, సాంస్కృతిక పోటీల్లోనే కాకుండా కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌లో ప్రతిభ చూపెడుతున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్, బి.యుగంధర్, కె.సత్యనారాయణ, దుర్గాంబ విద్యార్థులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

రేషన్ షాపుల్లో తనిఖీలు

ప్రజాశక్తి - ఆచంట

రేషన్ షాపుల్లో ప్రభుత్వం నిర్దేశించిన ధరలకంటే అధికంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ జి.కనకరాజు హెచ్చరించారు. మండలంలోని పలు రేషన్ దుకాణాలను, ఎండియు వాహనాలను తహశీల్దార్ కనకరాజు, సివిల్ సప్లరు డిటి దేవి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ పంపిణీ పై లబ్ధిదారులను ఆరా తీశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ ఎండియు వాహనదారులు సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన ధరల కంటే అధికంగా విక్రయాలు జరిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాల వద్ద ధరల పట్టికలు, రేషన్ దుకాణాల్లో స్టాకు తనిఖీ చేశారు.

మొగల్తూరు : మొగల్తూరులోని చౌక డిపో దుకాణాన్ని, బియ్యం రవాణా వాహనాన్ని మంగళవారం రాత్రి తహశీల్దార్ రాజకిషోర్ తనిఖీ చేశారు. గ్రామంలోని పదో నంబర్ దుకాణాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

హోటళ్లలో తహశీల్దార్ తనిఖీ

ప్రజాశక్తి - నరసాపురం

పట్టణంలోని పలు రెస్టారెంట్లలో తహశీల్దార్ టి.రాజరాజేశ్వరి సిబ్బందితో కలిసి మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రెస్టారెంట్లలో గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లు వినియోగిస్తున్న మాధురి రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు. హోటల్లో నాలుగు గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకుని, తగు చర్యల నిమిత్తం గ్యాస్ కంపెనీలకు అందించినట్లు తహశీల్దార్ రాజరాజేశ్వరి తెలిపారు. ఈ తనిఖీలో సివిల్ సప్లై టిటి అయితం వివి సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నిషేధించాలి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకుందామని భీమవరం హెడ్ పోస్ట్ ఆఫీసర్ ఎ.రాజు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం పురపాలక సంఘం, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో పోస్టల్ శాఖ కార్యాలయంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. గుడ్డ సంచులనే వినియోగించాలన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడారు. అనంతరం గుడ్డ సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పోస్టల్ సత్యనారాయణ, లెనిన్‌బాబు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కవితల పోటీలకు ఆహ్వానం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

ఉగాది వేడుకల్లో భాగంగా జిల్లా స్థాయిలో కవితలు, కథలు, సామెతల పోటీలు నిర్వహిస్తున్నామని, ఆసక్తి గలవారు పోస్టల్‌లో గానీ వాట్సప్ ద్వారా గానీ పంపించవచ్చు అని నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది, భారతీయ సంస్కృతికి సంబంధించి 15 సూక్తులతో కవితలు పంపించాలని, 9640088779 నంబరుకు గానీ, సర్ సివి.రామన్ స్కూల్లో గానీ ఈ నెల 20వ తేదీ లోపు అందించాలని తెలిపారు. 30న భీమేశ్వరస్వామి దేవస్థానంలో జరిగే ఉగాది వేడుకల్లో బహుమతులు అందజేస్తామని తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులకు బియ్యం పంపిణీ

ప్రజాశక్తి - పోడూరు

జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఐదు రోజుల వేడుకల్లో భాగంగా రెండో రోజు పోడూరులో మండలం జనసేన నాయకుల సౌజన్యంతో పారిశుధ్య కార్మికులకు బియ్యం బస్తాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా సెక్రటరీ చిట్టూరి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లా జాయింట్ సెక్రటరీ, పోడూరు మండలం అధ్యక్షులు రావి హరీష్ బాబు, పోడూరు గ్రామ అధ్యక్షులు బొక్కా గణపతి, మండల ఉపాధ్యక్షులు తోలేటి వేణు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు అట్టల పంపిణీ

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

పాలకొల్లు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిగమర్రు వద్ద 10వ తరగతి చదువుతున్న బాల బాలికలకు పరీక్ష అట్టలు అందజేశారు. ఏటా రోటరీ క్లబ్ నుంచి పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు అట్టలు ఇస్తున్నామని, అదేవిధంగా ఈ సంవత్సరం దిగమర్రు హైస్కూల్లో ఇవ్వడం సంతోషంగా ఉందని, విద్యార్థులు బాగా చదివి పబ్లిక్ పరీక్షలు రాయాలని క్లబ్ ప్రెసిడెంట్ రావాడ సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కోట శ్రీనివాస్, క్లబ్ సెక్రటరీ జవ్వాజి కళ్యాణ్, ట్రెజరర్ పోతాబత్తుల సత్యనారాయణ, రోటరీ ఫాస్ట్ ప్రెసిడెంట్ షేక్ పీర్ సాహెబ్ పాల్గొన్నారు.

రవిచంద్రను కలిసిన రామ్మోహన్‌నాయుడు

ప్రజాశక్తి - నరసాపురం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాయల సీమ రీజనల్ కోఆర్డినేటర్ బీద రవిచంద్రయాదవ్‌ను విజయ వాడలో మంగళవారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్‌నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంఎల్‌ఎ కోటాలో ఎంఎల్‌సి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన రవిచంద్రకు కొవ్వలి రామ్మోహన్ నాయుడు పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. అనంతరం ఇరువురు పలు రాజకీయ అంశాలపై చర్చించుకున్నారు.


రవి చంద్రయాదవ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న రామ్మోహన్ నాయుడు

సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత

నరసాపురం: పట్టణంలోని జనసేన కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్ సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. మొగల్తూరు మండలం నీటితిప్ప గ్రామానికి చెందిన సుందర రామకృష్ణకు రూ.1,75,895, రామన్నపాలెం లక్కు వారితోటకు చెందిన లక్కు నాగలక్ష్మికి రూ.20,000, కొప్పరు గ్రామానికి చెందిన గొల్లమందల చరితకు రూ.30,786 చెక్కులను అందించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ ఈ డబ్బులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ కుటుంబాలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్, కొల్లాటి గోపీకృష్ణ, బందేల రవీంద్ర, గుబ్బల మారాజు, కటకంశెట్టి సంజీవరావు పాల్గొన్నారు.

సరిపల్లిలో అక్రమ లేఅవుట్లు వేస్తే కఠిన చర్యలు

పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు

గణపవరం: మండలంలో సరిపల్లి, కొత్తపల్లికి వెళ్లే రహదారిలో అక్రమ లేఅవుట్లు ఏర్పాటు చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సరిపల్లి పంచాయతీ కార్యదర్శి డి.రామాంజనేయులు హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సరిపల్లి పంచాయతీ పరిధిలో అనుమతి లేకుండా లేఅవుట్లు ఏర్పాటు చేస్తే వారికి రహదారి, తాగునీరు, వీధిలైట్లకు అనుమతులు ఇవ్వబోమని తెలిపారు. అంతేకాకుండా పంచాయతీ అనుమతి లేకుండా లేఅవుట్లు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

హ్యాకథాన్ పోటీల్లో స్వర్ణాంధ్ర విద్యార్థుల హవా

ప్రజాశక్తి - నరసాపురం

మండలంలోని సీతారాం పురం గ్రామంలోని స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాలలో తృతీయ సంవత్సరం సిఎస్‌ఇ బ్రాంచ్‌కు చెందిన పి.వివేక్, ఎస్.భార్గవి, ఎం.సాయి సభ్యుల బృందం ఇటీవల బెంగళూరు ఐఐటి సంస్థ నిర్వహించిన హ్యాకథాన్ పోటీల్లో ట్రాన్సిట్ టెక్నీషన్‌గా ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా విజేతలు ట్రోఫీ, ధ్రువ పత్రాలు, అలాగే అడ్విన్ ప్రయివేట్ లిమిటెడ్‌లో ఇంటర్న్ షిప్ అందుకున్నారు. దీంతో పాటు స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలకు ఐఐటి ఆన్ క్యాంపస్ అత్యుత్తమ పురస్కారం, స్వర్ణాంధ్ర సిఎస్‌సి విద్యార్థి పి.వివేక్‌కు నెక్స్ట్ జెన్ ఇన్నోవేషన్ 2025 అవార్డు, జిబి.క్రిస్టినా మేడమ్‌కు బెస్ట్ ఐఐటి ఆన్ క్యాంపస్ ఫ్యాకల్టీ అవార్డు లభించాయి. 5 బహుమతులతో స్వర్ణాంధ్ర కళాశాల ప్రభంజనం సృష్టించింది. బహు మతులు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ కెవి. సత్యనారాయణ, ట్రెజరర్ కె.వెంకటేశ్వరస్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, కళాశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ అభినందించారు.

గోకార్ట్ ఛాంపియన్ షిప్ పోటీల్లో

సీతారాంపురంలోని స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ (అటానమస్) కళాశాలలో తృతీయ సంవత్సరం మెకానికల్ బ్రాంచ్‌కు చెందిన విద్యార్థులు, స్పార్క్ రేసర్స్ టీమ్ కెప్టెన్ వై.రాంబాబు, వైస్ కెప్టెన్ పి.చరణ్ ప్రతిభ చూపారు. ఇటీవల ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ టెక్కలి శ్రీకాకుళం కళాశాల వారు నిర్వహించిన గోకార్ట్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో స్వర్ణాంధ్ర విద్యార్థులు బెస్ట్ ఇన్నోవేషన్ అవార్డు, రూ.పది వేల నగదు కైవసం చేసుకున్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ కెవి. సత్యరానారాయణ, ట్రెజరర్ కె.వెంకటేశ్వరస్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, కళాశాల ప్రిన్సిపల్ ఎస్.సురేష్‌కుమార్ అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

సూర్యనారాయణకు ఘన నివాళి

ప్రజాశక్తి - పోడూరు

జిన్నూరు గ్రామ ప్రముఖులు, మాజీ సొసైటీ అధ్యక్షులు, కీర్తిశేషులు కొప్పర్తి సూర్యనారాయణ విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం జిల్లా స్థాయి ప్రజాచైతన్య సైకిల్ యాత్ర జిన్నూరు విచ్చేసిన సందర్భంగా యాత్ర బృందానికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి విశేష కృషి చేసిన సూర్యనారాయణ విగ్రహం వద్ద యాత్ర బృందం నివాళులర్పించింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిన్నూరు గ్రామ కార్యదర్శి కొప్పర్తి నరసింహమూర్తి, సీనియర్ నాయకులు తాళ్లబత్తుల గాంధీ, గుబ్బల గంగాజలం, చివటపు ఆంజనేయులు, దాడి గౌరమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న నేతలు

ఉపాధి కూలీలు చలో విజయవాడలో పాల్గొనాలి

నరసాపురం: చలో విజయవాడ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొనాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుబ్బల నాగేశ్వరరావు (చిన్ని) డిమాండ్ చేశారు. మంగళవారం వైఎస్ పాలెంలో ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడారు. వ్యవసాయ కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో కనీస వేతనం పెంచాలన్నారు. కొత్తవారికి జాబు కార్డులు మంజూరు చేయాలని, ఉపాధి కూలి రూ.600లకు పెంచి 200 రోజులు పని దినాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గుబ్బల పంతులు, చింతపల్లి జ్యోతి, చింతపల్లి మహాలక్ష్మి, గుబ్బల సరోజిని పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

మొగల్తూరు: మండలంలోని రామన్నపాలెంలో మంగళవారం పశు వైద్య శిబిరం నిర్వహించామని పశు వైద్యాధికారి జి.నీలిమ తెలిపారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణలో భాగంగా నిర్వహించిన శిబిరంలో 142 పశువులకు వ్యాధి నివారణా టీకాలు వేశామని డాక్టర్ నీలిమ తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఉన్నారు.

నాలుగు ట్రాక్టర్లు సీజ్

మొగల్తూరు: ఇసుక అక్రమ రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను మంగళవారం సీజ్ చేశామని తహశీల్దార్ కె.రాజకిషోర్ తెలిపారు. రాజుగారితోట తూర్పుతాళ్ల గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేసి ఒక్కో ట్రాక్టర్‌కు రూ.2000 చొప్పున అపరాధ రుసుం విధించామని ఆయన తెలిపారు.

నీటి ఎద్దడి రానివ్వం : ఎంపిపి

తాడేపల్లిగూడెం: గ్రామంలో నీటి ఎద్దడిని ఎట్టి పరిస్థితుల్లో రానివ్వబోమని మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పి.శేషులత పేర్కొన్నారు. జగన్నాథపురంలోని ఎస్‌సి కాలనీలో తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని, అధికారుల దృష్టికి రావడంతో మంగళవారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో రెండు ట్యాంకర్లతో నీటిని ప్రజలకు అందించే ఏర్పాటు చేశారు. తాగునీటి లైన్ ఏర్పాటు చేసేందుకు మరమ్మతులు చేస్తున్నారని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ఎం.వెంకటేష్ తెలిపారు. అందులో భాగంగానే కాలనీలో నీటి ఎద్దడి వచ్చిందన్నారు. తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా సర్పంచి ఉండ్రాజవరపు చంద్రిక ఆధ్వర్యంలో పైప్‌లైన్ తవ్వుతున్నారని ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రాజా శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి చంద్రిక, కార్యదర్శి శ్రీనివాస చంద్రరాజు, రాజు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

నరసాపురం: ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో తలపెట్టిన జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని మెగా అభిమానులు పిలుపునిచ్చారు. మంగళవారం రాజగోపాల స్వామి దేవస్థానంలో నిర్వహించిన సమావేశంలో జన సమీకరణ, ఏర్పాట్లపై చర్చించారు. సమావేశంలో అభిమానులు మాట్లాడుతూ డిప్యూటీ సిఎం హోదాలో తమనేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సభకు నరసాపురం నియోజకవర్గం నుండి మెగా అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నట్లు ప్రకటించారు.

అంగన్వాడీల సంక్షేమమే లక్ష్యం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

అంగన్‌వాడీ ఆశా వర్కర్లకు గ్రాడ్యుటీ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని టిడిపి అంగన్‌వాడీ డ్వాక్రా సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరగాని నారాయణమ్మ మంగళవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని సుమారు 1.5 లక్షల మంది అంగన్వాడీల మనోభావాలను పరిగణలోకి తీసుకొని గ్రాడ్యుటీ అమలు చేసి 62 సంవత్సరాల వయోపరిమితిని పెంచడం హర్షనీయమని పేర్కొన్నారు.

చేతివృత్తుల వారికి లయన్స్ చేయూత

ప్రజాశక్తి - ఉండి

సమాజంలో చేతివృత్తులతో జీవనోపాధి పొందుతున్న వారిని ఆదుకోవడానికి చిరు ప్రయత్నం ఉండి లయన్స్ క్లబ్ చేసినట్లు క్లబ్ కార్యదర్శి ముదునూరి శివరామరాజు అన్నారు. ఉండిలో మంగళవారం శివరామరాజు నివాసంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రీజియన్ ఛైర్మన్ గొంట్ల కృష్ణమూర్తి 50 శాతం ఖర్చు భరించి ఇచ్చిన గ్రైండర్, గొడుగులు, వీల్‌ఛైర్, ట్రై సైకిల్ లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. క్లబ్ ఉపాధ్యక్షులు గాదిరాజు రంగరాజు, అడ్మినిస్ట్రేటర్ రుద్రరాజు నరసరాజు, డిసి కన్నెగంటి రూత్ కళ మాట్లాడారు. కార్యక్రమంలో బివిఆర్‌కె.సుబ్బరాజు, పాలతీర్థపు నరసింగరావు, కాగిత మహంకాళి, జి.రాము, బొండాడ కేశవరావు, భూపతిరాజు హరనాథ్ రాజు పాల్గొన్నారు.

ఉండి క్లబ్‌కు అవార్డుల పంట

ఉండి లయన్స్ క్లబ్‌కు రీజియన్ స్థాయిలో అవార్డులు దక్కాయి. అవార్డు గ్రహీతలను సమావేశం అభినందించింది. ఫస్ట్ బెస్ట్ ట్రెజరర్‌గా పాలతీర్థపు నరసింగరావు, బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు క్లబ్ అధ్యక్షులు సత్తి బ్రహ్మారెడ్డి, అప్రిసియేషన్ అవార్డు, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ రుద్రరాజు నరసరాజు, సెకండ్ బెస్ట్ బ్యానర్ ప్రజంటేషన్ అవార్డు ఉండి క్లబ్‌కు వచ్చినట్లు క్లబ్ కార్యదర్శి తెలిపారు.

15న పెనుమంట్ర మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - పెనుమంట్ర

పెనుమంట్ర మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 15వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని ఎంపిడిఒ పి.సామ్యూల్ తెలిపారు. స్థానిక ఎంపిపి మీటింగ్ హాల్లో జరిగే ఈ సమావేశానికి ఎంపిపి కర్రి వెంకట నారాయణరెడ్డి (వాసు) అధ్యక్షత వహిస్తారని, మండలంలోని రెవెన్యూ, విద్య, వ్యవసాయం, వైద్య - ఆరోగ్యం, ఎక్సైజ్, పశు వైద్యం, జాతీయ ఉపాధి హామీ వంటి 21 ముఖ్యమైన శాఖల అధికారులు హాజరై అభివృద్ధి గురించి, చేపట్టే కార్యక్రమాల గురించి వివరిస్తారని ఎంపిడిఒ తెలిపారు.

జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ

'e' ప్రొక్యూర్మెంటు టెండర్ నోటీసు

ఆర్.ఒ.సి. నెం. 39/2024-ఇ.1. ది. 11-03-2025

జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ పరిధిలో ఈ దిగువ తెలిపిన పనులు చేపట్టుటకు 'ఇ' ప్రొక్యూర్‌మెంటు ద్వారా టెండరులు పిలువబడుచున్నది.

వ.నెం.	పని వివరము	పనుల సంఖ్య	ECV (రూ.లక్షలలో)
1	జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ పరిధిలోని లలితమ్మ టెంపుల్ నుండి పారిజాతగిరి ఆర్చి వరకు బిటి రోడ్డు నిర్మాణం (15th FC ఫండ్స్)	1	69.44

సంబంధిత వివరములు https:\tender.epeprocurement.gov.in వెబ్ సైటు నందు ది. 12-03-2025 వ తేది ఉదయం గం. 10-00 ల నుండి చూడవచ్చును. ఇతర వివరములకు మున్సిపాలిటీ కార్యాలయము, ఇంజనీరింగ్ విభాగము నందు సంప్రదించగలరు.

సం/- కమీషనర్
జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ.

రోగులకు మెరుగైన సేవలందించాలి

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం ఏరియా ఆస్పత్రి కమిటీ సభ్యులుగా యెనుముల సతీష్, డాక్టర్ మాదంశెట్టి కోటేశ్వరరావు, పోలిశెట్టి పుష్ప నళిని, కాగిత వెంకటేశ్వరరావు, సంకరపు వెంకటేశ్వరావుకు ఎంపికయ్యారు. మంగళవారం ప్రభుత్వాస్పత్రిలో వీరిని ఆస్పత్రి సిబ్బందికి పరిచయం చేశారు. ఆసుపత్రి ఛైర్మన్‌గా ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్ వ్యవహరించారు. ఈ కమిటీలో జనసేన నుంచి ఇద్దరు, టిడిపి నుంచి ఇద్దరు, బిజెపి నుంచి ఒకరికి స్థానం దక్కింది. ఈ సందర్భంగా విప్ నాయకర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలందించేందుకు కమిటీ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆర్.సుప్రియ, డాక్టర్ జెట్టి గణేష్, బిజెపి కన్వీనర్ మేకల సతీష్ పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లైయింట్ అయిన ఖండవల్లి సుహాస్ దేవ్, S/o. మణిరాజు నివాసము జట్లపాలెం నాకు ఇచ్చినటువంటి సమాచారము ప్రకారము సదరు నా క్లైయింటు ఖండవల్లి సుహాస్ దేవ్ గారు ప.గో॥జిల్లా, తాడేపల్లిగూడెం సబుడి, తాడేపల్లిగూడెం మున్సిపాలిటి, 27వ వార్డు, R.S.No. 166/3 దాఖలా డోరు నెం. 14-47-27 రు దాఖలా చ.గ.118-88 స్థలము ఇందులో గల రేకుల షెడ్డు ఇల్లు సహా ఆస్తిని ఖండవల్లి నాగరాజు గారి భార్య ఖండవల్లి సాయివాణి గారి నుండి క్రయం పొందుటకు నిర్ణయించుకున్నారు. సదరు ఆస్థిపై ఎవ్వరికైనా ఎటువంటి బకాయిలు వున్ననూ, ఎటువంటి తగాయిదాలు వున్ననూ ఈ రోజు నుండి 07 రోజులు లోగా నా క్లైయింటు అడ్రస్సుకు గాని, నా అడ్రస్సుకు గాని నోటీసు పూర్వకంగా తెలియపరచవలెను. సదరు గడువు కాలపరిమితి 07 రోజులు ముగిసిన తదుపరి ఎవ్వరైననూ ఎటువంటి చర్యలు జరిగించిననూ అవి నా క్లైయింటును బైండ్ చేయజాలవు.

మీసాల జగదీష్
అడ్వకేటు, రామచంద్రపురం
సెల్: 63053 07196

మహారాజశ్రీ ఏలూరు 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
M.V.O.P. No. 318/2023

బిట్వీన్ :
యడ్ల దేవమాత ...పిటీషనరు
Vs
సాహన్ వగైరా ...రెస్పాండెంట్లు

To,
R2) పార్వతి పరమేశ్వర ట్రాన్స్‌లాజిస్టిక్స్ (P), No. 922, 28th మెయిన్, 18th క్రాస్, D. గ్రూప్, పూర్ణచంద్ర లే అవుట్, నాగర్‌బావి,చిక్క బినవర, బెంగుళూరు, కర్ణాటక-560090.

పై నెంబరు గ్రంధములో R2 అయిన మీరు పై కోర్టులో ప్రత్యక్షంగా కానీ, వకీలు ద్వారా కానీ **ది.21-03-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలయునని, లేని యడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియచేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

B. Thukaram,
B.Sc.,B.L.,
Advocate
Eluru, Eluru.Dt
Ph: 235764

Eluru
Date: 11-03-2025

దస్తావేజు పోయినది

నా క్లైయింటు నాకు ఇచ్చిన సంజాయిషి ప్రకారం: తూర్పుగోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, అచ్చన్నపాలెం గ్రామ కాపురస్తులైన కొరపాటి వెంకట సుబ్బారావు గారి భార్య వీరాకుమారి అభ్యర్ధన:

పై గ్రామంలోని R.S.No. 323/3B లోని Door No. 2-103 గల R.C.C. బిల్డింగ్ వారికి వారి సోదరుడు మరియు తల్లి గారి ద్వారా Gift Settlement దస్తావేజు ద్వారా వారికి వచ్చియున్నది. దానికి లింక్ డాక్యుమెంట్ అయినటు వంటి ప్రభుత్వ పట్టా అనగా తహశీల్దారు నల్లజర్ల మండలం ద్వారా వారి తండ్రి గారైన గారపాటి ఏసురత్నం గారికి పై తెలిపిన స్థలం రిత్యా ఇవ్వబడిన పత్రం, కొన్నిరోజుల క్రితం తన స్వగృహం అచ్చన్నపాలెం నుండి తాడేపల్లిగూడెం వెళ్ళుతుండగా పోగొట్టుకొనియున్నారు. కావున ఆ పత్రము ఎవరికైనా దొరికిన యెడల నా క్లైయింటుకు అందజేయగలరు.

P.V.N.V.BHADRUDU
Advocate
Tadepalligudem
Mob No. 77023 11197

నేడు ఉచిత గుండె వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఆచంట

మండలంలోని పెనుమంచిలి పంచాయతీ పరిధి జార్జిపేట సల్లపూడి వారి ఆడిటోరియంలో ఈ నెల 12వ తేదీ బుధవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ భారత జనతా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించనునట్లు ట్రస్ట్ సభ్యులు బాబూరావు మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ శిబిరంలో విజయవాడ ఉషా కార్డియాక్ సెంటర్ డాక్టర్ వైవి.రావు వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శిబిరంలో ఆయాసం, ఉబ్బసం, పిల్లికూత, చాతి నొప్పి, చాతిలో మంట, శ్వాస అందకపోవడం, ఎడమ చేయి లాగడం కళ్లు తిరగడం తదితర లక్షణాలతో ఇబ్బందులు పడుతున్న వారికి 2డి ఎకో గుండె స్కానింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పది విద్యార్థులకు ఉచిత బస్సు సర్వీసులు

ఆర్‌టిసి డిపో మేనేజర్ మూర్తి

తాడేపల్లిగూడెం: పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులు ఈ నెల 17 నుంచి 31వ తేదీ వరకూ నడపనున్న ఆర్‌టిసి ఉచిత బస్సులను ఉపయోగించుకోవాలని తాడేపల్లిగూడెం ఆర్‌డిపో డిపో మేనేజర్ యేలూరి సత్యనారాయణమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల ఉన్నతి కోసం ఆర్‌టిసి పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సులను పరీక్షల కోసం ఏర్పాటు చేసిందని, విద్యార్థులు తప్పనిసరిగా తమ హాల్ టికెట్‌ను చూపించి ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఘనంగా డిగ్రీ కాలేజీ వార్షికోత్సవం

ప్రజాశక్తి - గణపవరం

స్థానిక డిగ్రీ కాలేజీలో మంగళవారం 54 వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాలేజీలో మొదటి, రెండు, మూడో సంవత్సరం చదివి పాసై బయటకు వెళ్తున్న నేపథ్యంలో వారికి వీడ్కోలు వేడుకలు నిర్వహించారు.కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి మాట్లాడుతూఉన్నత చదువులు చదివి ఉత్తమ పౌరులుగా జీవించాలన్నారు. కార్యక్రమంలో కాలేజీ వైస్ ప్రిన్సిపల్ పి.మధురాజు, లెక్చరర్లు పాల్గొన్నారు అనంతరం క్రీడా పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందచేశారు.

MUNICIPAL CORPORATION, ELURU

e-PROCUREMENT TENDER NOTICE No: 114/General/2024-25, Dated. 11-03-2025

The Commissioner, Municipal Corporation, Eluru inviting tenders from the interested, eligible Contractors for **"Supply and delivery of 50HP DAM and 90HP DAM vertical Open well submersible pump set to Denduluru raw water pumping station of Eluru Municipal Corporation."** with an amount of Rs. **38.79** Lakhs.

Last date for receipt of application towards tender schedule is 18-03-2025. Last date of receipt of tenders is 19-03-2025. Further details can be known from this office detailed tender notice or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone/ Fax: 08812-232101).

Sd/- **COMMISSIONER**
MUNICIPAL CORPORATION, ELURU

గ్రామపంచాయతీ కార్యాలయము, పాలచర్ల. రాజవరం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం./2025 తేదీ.11-03-2025

ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి మండలం, పాలచర్ల.రాజవరం గ్రామపంచాయతీ యొక్క ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా సిబ్బందికి నియమకం చేయుటకు సీల్డు వేసిన టెండర్లు ది. 24-03-2025వ తేదీన ఉదయం గం. 11.30 ని॥లకు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, లేక వారిచే అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు మధ్యాహ్నం గం. 12.30 ని॥లకు హాజరైన టెండర్లదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరవబడును. డిపాజిట్లు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఇతర విషయములు ఆఫీసు పని వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరములు	సంఖ్య	కాలము	ధరావత్తు
1	పారిశుద్ధ్యం-ప్రజారోగ్యం నిర్వహణ	2	1-4-2025 నుండి 31-3-2026 వరకు	1 సం॥ము
2	మంచినీటి సరఫరా నిర్వహణ	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	కాలమువరకు
3	వీధి విద్యుత్ లైట్లు నిర్వహణ	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	6000/-

గమనిక: 1నిధుల నిల్వలు బట్టి నెలకు ఒక పర్యాయము జీతాలు చెల్లించబడును.

సం/- **కుంజా రవీంద్ర**
పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ పాలచర్ల.రాజవరం
జీలుగుమిల్లి మండలం, ఏలూరు జిల్లా.

గ్రామపంచాయతీ కార్యాలయము, వైవాక

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.3/2024 తేదీ.11-03-2025

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, వైవాక గ్రామపంచాయితీ నందు కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై ఈ క్రింది పనులు ది.01-04-2025 తేది నుండి ది.31-03-2026 వరకు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుతున్నది. ఈ టెండర్లను ది. 22-03-2025 తేది ఉదయం 11.00 గంటల వరకు వైవాక గ్రామపంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదే రోజు సాయంత్రం 2-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు పరచవలెను. ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు వేళలందు పంచాయితీ నందు అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనిపేరు	సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1	పారిశుద్ధ్య కార్మికులు	01	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
2	PWS మోటార్ ఆపరేటర్	02	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
3	ఎలక్ట్రీషియన్	01	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-

నోట్: 1) గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయితీ నిధులు, నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. 3) ఎలక్ట్రీషియన్ పని కొరకు దరఖాస్తు చేసుకొన్న వారు సంబంధిత ప్రావీణ్యతా ధ్రువీకరణ పత్రంను సమర్పించవలెను. 4) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 5) టెండర్ అమోదము పొందిన వారు పంచాయితీ వారి విధులకు అంగీకరిస్తూ అగ్రిమెంట్ రాసి ఇవ్వవలెను.

సం/- **నున్న పద్మావతి**
సర్పంచ్, వైవాక గ్రామపంచాయితీ
ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా.

సం/- **పి. మనోజ్ కుమార్**
గ్రామపంచాయితీ కార్యదర్శి, వైవాక
ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా.

గ్రామపంచాయతీ కార్యాలయము, ములకలపల్లి

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.1/2024 తేదీ.11-03-2025

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, ములకలపల్లి గ్రామపంచాయితీ నందు కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై ఈ క్రింది పనులు ది.01-04-2025 తేది నుండి ది.31-03-2026 వరకు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుతున్నది. ఈ టెండర్లను ది.22-03-2025 తేది ఉదయం 12.00 గంటల వరకు ములకలపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదే రోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు పరచవలెను. ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు వేళలందు పంచాయితీ నందు అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనిపేరు	సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1	పారిశుద్ధ్య కార్మికులు	01	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
2	PWS మోటార్ ఆపరేటర్	01	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
3	ఎలక్ట్రీషియన్	01	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-

నోట్: 1) గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయితీ నిధులు, నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. 3) ఎలక్ట్రీషియన్ పని కొరకు దరఖాస్తు చేసుకొన్న వారు సంబంధిత ప్రావీణ్యతా ధ్రువీకరణ పత్రంను సమర్పించవలెను. 4) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 5) టెండర్ అమోదము పొందిన వారు పంచాయితీ వారి విధులకు అంగీకరిస్తూ అగ్రిమెంట్ రాసి ఇవ్వవలెను.

సం/- **ఘంటా వెంకట నాగేశ్వరరావు**
సర్పంచ్, ములకలపల్లి గ్రామపంచాయితీ
ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా.

సం/- **మల్లెల శ్రీనివాసు**
గ్రామపంచాయితీ కార్యదర్శి, ములకలపల్లి
ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా.

గ్రామపంచాయతీ కార్యాలయము, బొమ్మినంపాడు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.5/2024 తేదీ.11-03-2025

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, బొమ్మినంపాడు గ్రామపంచాయితీ కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై ఈ క్రింది పనులు ది.01-04-2025 తేది నుండి ది.31-03-2026 వరకు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుతున్నది. ఈ టెండర్లను ది. 22-03-2025 తేది ఉదయం 11.00 గంటల వరకు బొమ్మినంపాడు గ్రామపంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదే రోజు సాయంత్రం 2-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు పరచవలెను. ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు వేళలందు పంచాయితీ నందు అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనిపేరు	సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1	పారిశుద్ధ్య కార్మికులు	02	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
2	PWS మోటార్ ఆపరేటర్	02	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
3	ఎలక్ట్రీషియన్	01	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-

నోట్: 1) గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయితీ నిధులు, నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. 3) ఎలక్ట్రీషియన్ పని కొరకు దరఖాస్తు చేసుకొన్న వారు సంబంధిత ప్రావీణ్యతా ధ్రువీకరణ పత్రంను సమర్పించవలెను. 4) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 5) టెండర్ అమోదము పొందిన వారు పంచాయితీ వారి విధులకు అంగీకరిస్తూ అగ్రిమెంట్ రాసి ఇవ్వవలెను.

సం/- **దారం సుధ**
సర్పంచ్, బొమ్మినంపాడు గ్రామపంచాయితీ
ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా.

సం/- **మల్లెల శ్రీనివాసు**
గ్రామపంచాయితీ కార్యదర్శి, బొమ్మినంపాడు
ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా.